# K L University
(Koneru Lakshmaiah Education Foundation)
Estd. u/s 3 of UGC Act 1956
Green Fields, Vaddeswaram, (via) K.C. Works P.O. - 522 502, Guntur District, A.P.
Phones: 08645-246948, 246615 ' FAX: 08645-247249, 0866-2577902
Constituent College KLCE Accredited by NAAC with CGPA 3.76/4.00
Approved by A.I.C.T.E ± Accredited by N.B.A.± ISO 9001-2000 Certified


## Department of Electronics & Computer Science Engineering

**Report on NSS Activity**

# Swachh Bharat

Conducted on

***25th July 2017***

ECSE Dept. in association with NSS Cell of KLU has organized Swachh Bharath in IPATAM village. A team 60 Student Volunteers participated in this event and made it a grand success. NSS Volunteers went to each household in the village and gave importance of cleanliness of the surroundings. The volunteers actively participated and cleaned the roads of the village, sprinkled the belching power on the side of the open drains and on roads. They also sprinkled the kerosene on the stagnated water. They also cleaned the primary school surrounding's in the village.








SANTOOR



# పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత

**తాడేపల్లి, జులై 25 (కెఎన్ఎన్)** : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పించారు. కేఎల్‌యూ-ఎన్ఎస్ఎస్ సెల్ చేపట్టిన స్వచ్ఛభారత్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని ఇప్పటం, కొలనుకొండ గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించినట్లు యూనివర్శిటీ డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్ పేర్కొన్నారు. అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రవీంద్రనాథ్, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కె.శ్రీపతిరాయ్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, నీటిశుద్ధి కేంద్రాలు, గ్రంథాలయాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు, గ్రామ చావడిలను శుభ్రం చేసినట్లు వివరించారు. అలాగే మురుగు కాలువలు, చెత్తకుప్పలు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు, మురుగునీటితో బ్లీచింగ్ చల్లి, కిరోసిన్, ఆయిల్ బాల్స్‌వేసి శుభ్రపరిచినట్లు పేర్కొన్నారు. కార్యక్రమాలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు సహకారం అందించారు. కార్యక్రమాన్ని హాబీక్లబ్స్ ఇన్‌చార్జి డాక్టర్ ఆర్.శుభకరరాజు, ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జ్‌లు పి.గోపీకృష్ణ, జి.అరుణశ్రీ, రాధిక, దీపు, పి.విజయకృష్ణ సీఈఏ కో-ఆర్డినేటర్లు డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, పి.సురేష్ పర్యవేక్షించారు.

ఆంధ్రప్రభ Wed, 26 July 2017
epaper.prabhanews.com//c/20888712

# పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి భాధ్యత



పరిసరాలు శుభ్రం చేస్తున్న కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

**తాడేపల్లి :** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన భాధ్యత ప్రజలందరిపై ఉందని కేఎల్‌యూ డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్ అన్నారు. మంగళవారం కేఎల్‌యూ దత్తత గ్రామాలైన ఇప్పటం, కొలనుకొండ గ్రామాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిర్వహించి ప్రజలందరకీ అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామాలలోని పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, నీటి శుద్ధి కేంద్రాలు, గ్రంథాలయాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు శుభ్రం చేశారు. కార్యక్రమాన్ని అసోసియేట్ డీన్ డాక్టర్ కె. రవీంద్రనాధ్, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ శ్రీపతిరాయ్, హాబీ క్లబ్స్ ప్రొఫెసర్ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆర్ ప్రభాకర్‌రాజు, ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జ్‌లు గోపీకృష్ణ, అరుణశ్రీ, రాధికా, దీపూ, విజయకృష్ణ, సిఇఏ కో ఆర్డినేటర్లు డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, సురేష్‌లు పర్యవేక్షించారు.

# స్వచ్ఛతకు బాటలు

## కేఎల్‌యూ విద్యార్థుల పారిశుద్ధ్య కార్యక్రమాలు



ఇప్పటంలో పాఠశాల ఆవరణను శుభ్రం చేస్తున్న కేఎల్‌యూ విద్యార్థినులు

**ఇప్పటం(తాడేపల్లి), న్యూస్‌టుడే:** మహాత్మగాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించాలంటే ప్రతి ఒక్కరు చేతులు కలపాలి. అదే స్ఫూర్తితో ఎప్పుడూ తరగతి గదుల్లో తీరికలేకుండా పాఠ్యపుస్తకాలతో కుస్తీ పట్టే సాంకేతిక విద్యార్థులు స్వచ్ఛతకు నడుంకట్టారు. మంగళవారం రెండు గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామాలను శుభ్రం చేశారు.

★ కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయంలో సాంకేతిక విద్య చదివే 60 మంది విద్యార్థులు స్వచ్ఛత బాటపట్టారు. తాడేపల్లి మండలం ఇప్పటం, కొలనుకొండ గ్రామాల్లో రెండు బృందాలుగా విడిపోయి సామాజికంగా కావాల్సిన సాంకేతికతను మండల పరిషత్ పాఠశాలల్లో అవగాహన కల్పించడమే కాకుండా చీపుర్లు పట్టి ఆయా పాఠశాలల ఆవరణలను శుభ్రం చేశారు. గ్రామాల్లోని వీధులను ఊడ్చారు. మురుగుకాలువలపై బ్లీచింగ్ చల్లారు. మురుగు దుర్వాసన రాకుండా చర్యలు తీసుకున్నారు. గ్రామాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులను చూసిన గ్రామస్థులు తాముసైతం అంటూ చేయూత అందించారు. ఇప్పటం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. కొలనుకొండలో ముస్లింలు నివసించే ప్రాంతంలో దోమల నివారణ మందు చల్లారు. పరిసరాల పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామీణులకు వివరించారు. జాతీయసేవా విభాగం కార్యకర్తలుగా ఉన్న వీరంతా పాఠశాలల్లో బాలబాలికలకు కంప్యూటర్ విద్యపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత వివరించారు. ఇప్పటం సర్పంచి పత్యాల పద్మ, ఆదర్శ రైతు పిచ్చియ్య, ఉపాధ్యాయులు రామారావు, జాతీయ సేవా విభాగం నిర్వాహకులు పాల్గొన్నారు.

| S. No. | Name of the event | No of students participated |
|---|---|---|
| 1 | Swachh Bharat | 60 |

**Faculty in charge**
**(P GOPI KRISHNA)**

**HoD**
**(Dr. K RAGHAVA RAO)**